

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

23 ఆగస్టు 2025 పేజీలు : 08


పీ4 అమలుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్న

# ఆర్డీవో భూమిరెడ్డి పావని

## 5521 మంది గుర్తింపు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**



ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వం నూతనంగా రూపొందించిన పీ4 కార్యక్రమం అమలుకు స్థానిక ఆర్డీవో, ఈ కార్యక్రమానికి ప్రభుత్వం నోడల్ అధికారిణిగా నియమించిన భూమిరెడ్డి పావని ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని దృష్టి సారించి కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్2047 ప్రకటించి.. అందులో భాగంగా పీ4 పథకాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిన విషయం విదితమే. ఇందులో భాగంగా దాతలను గుర్తించి మార్గదర్శకులుగా, నిరుపేద కుటుంబాలను గుర్తించి బంగారు కుటుంబంగా నామకరణం గావించిన విషయం తెలిసిందే. అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారం, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను నూరు శాతం అమలు చేయాలని చర్యలు తీసుకునే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పీ4 పథకం కూడా లక్ష్యం మేరకు అమలు చేయాలని భావిస్తూ ఇటీవల నియోజకవర్గస్థాయిలో నోడల్ అధికారిణి భూమిరెడ్డి పావని అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కాగా తమ విధుల్లో అత్యంత చురుగ్గా, అంకితభావంతో నిబ్ధతతో వ్యవహరించే ఆర్డీవో పావని పీ4 కార్యక్రమ నోడల్ అధికారిణిగా ఈ కార్యక్రమాన్ని కూడా మెరుగ్గా అమలు చేయాలని భావిస్తున్నారు. ఆమె ఇటీవల ఆత్మకూరులో నిర్వహించిన మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి చైర్మెన్‌గా వ్యవహరించి అత్యంత పటిష్టంగా నిర్వహించడం, దాదాపు 3 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించడం తెల్సిందే. దాంతో ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్‌ల చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఆర్డీవో అవార్డును అందుకున్నారు. ఏ కార్యక్రమాన్నైనా సక్రమంగా లక్ష్యసాధన దిశగా నిర్వహించాలని భావించే యువ అధికారిణి పావని.. పీ4 కార్యక్రమాన్ని నియోజకవర్గంలో లక్ష్యంకన్నా అధికంగా అమలు చేయాలని భావించి ఆ మేరకు కార్యసాధనకు దిగారు. ఆత్మకూరు

-మిగతా 2లో











# విద్యార్థులకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

## ఆక్రమణలపై దృష్టి పెట్టని టౌన్ ప్లానింగ్ అధికారులు




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రోజురోజుకు విస్తరిస్తుండడంతో ట్రాఫిక్ కూడా విపరీతంగా పెరిగి విద్యార్థులకు నిత్యం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ముఖ్యంగా నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో, ఆర్టీసీ, మద్రాస్ బస్టాండ్, విఆర్సి సెంటర్, లీలా మహల్ సెంటర్, కూరగాయల మార్కెట్ రోడ్డు, బార్కస్, చిన్న బజార్, పెద్ద బజార్, మూలపేట, డీకే డబ్ల్యూ తదితర ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ కష్టాలు విద్యార్థులకు తప్పడం లేదు. ఉదయం పూట వివిధ పాఠశాలకు, కాలేజీకి వెళ్లే విద్యార్థులు వారు పడే అవస్థలు వర్ణాతీతం. ముఖ్యంగా నగరంలోని ఆర్ టి సి బస్టాండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు నిత్యం ట్రాఫిక్ కష్టాలు, వాహనాల జోరుతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనంలో వెళ్లే వాహనాలకు దారి దొరక్క వారు పడే అవస్థలు వర్ణాతీతం. పెద్ద ఎత్తున వాహనాల జోరుతో ఎటు చూసినా స్కూళ్ల సమయంలో వాహనాల రద్దీతో విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. వాహనాలు ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ నిలిపివేయడం, కనీసం హారన్, సిగ్నల్ వేయకపోవడంతో విద్యార్థులు ఆ వాహనాలు ఎటుపోతున్నాయో, ఎటు వస్తున్నాయో తెలియక వాటి వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో కొన్నిచోట్ల పాదాచారులు నడిచేందుకు కూడా దారులు లేనివిధంగా ఆక్రమణలతో రోడ్లు కుదించుకుపోయినాయి. ఒకపక్క ఆక్రమణలు మరోపక్క ఇష్టానుసారంగా దుకాణాలు ముందుకు వచ్చేసి ప్రజలు పడే అవస్థలు వర్ణాతీతం. వీటివల్ల విద్యార్థులు సకాలంలో ఆయా పాఠశాలల, కాలేజీలకు వెళ్లలేక వారు అవస్థలు పడుతున్నారు. ఆక్రమణలతో పలు రహదారులు కుదించకపోయి మరోపక్క వాహనాల జోరుతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. కనీసం విద్యార్థుల పాఠశాల సమయంలోనైనా వాహనాలను మళ్లించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేస్తే బాగుంటుందని విద్యార్థులు కోరుతున్నారు. విద్యా ప్రాంగణాల వద్ద వాహనాలు జోరు తగ్గే విధంగా నిదానంగా పోయే విధంగా బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఆర్‌అండ్‌బి అధికారులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. గతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఒక టీం ఉండి వారానికి ఒక సారి ఆక్రమణలపై చర్యలు తీసుకునేవారు, ప్రస్తుతం అలాంటివి లేకపోవడంతో నగరంలో ప్రజలకు ఇటు ఆక్రమణలు, అటు ట్రాఫిక్‌తో కష్టాలు తప్పడం లేదు. మద్రాస్ బస్టాండు కూరగాయల మార్కెట్ ప్రాంతంలో కూడా ఉదయం పూట విద్యార్థులు ట్రాఫిక్‌తో నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఫుట్పాతులు కూడా ఆక్రమణకు గురికావడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు విద్యార్థులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మంత్రి ఆనం చొరవతో ఆలయాల అభివృద్ధి



ఏఎంసీ ఛైర్మన్ అరికట్ల, కన్వీనర్ దేవరాల

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవతో మర్రిపాడు మండలంలోని పలు గ్రామాల ఆలయాలు అభివృద్ధి చెందేందుకు సిద్ధంగా ఉన్నాయని, అందుకు సంబంధించిన నిధులను కేటాయించడం జరిగిందని ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్‌లు అన్నారు. మండల పరిధిలోని అచ్చిమాంబ ఆలయం వద్ద డిడిఎన్ పథకాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని 15 గ్రామాల్లోని రామాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఒక్కొక్క రామాలయానికి ఐదు లక్షలు మంజూరైనట్లు తెలిపారు. దీంతోపాటుగా మండల పరిధిలోని నందవరం శివాలయానికి కోటి 20 లక్షల రూపాయలు, పల్లవోలు గ్రామంలో కళ్యాణ మండపం నిర్మించేందుకు మరో కోటి రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. అంతేకాకుండా డీసీపల్లి రామాలయానికి కోటి పది లక్షల రూపాయలు మంజూరయ్యేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. దీర్ఘకాలిక రాజకీయ వేత్తగా, అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడిగా అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. ఏ శాఖలో పనిచేసిన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ మండల అభివృద్ధికి తోడ్పడుతున్న ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ ఆధ్వర్యంలో పద్మ విభూషణ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వింజమూరు పాత బస్టాండ్ సెంటర్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, బిజెపి మండల కన్వీనర్ డేగ, మధు యాదవ్, పులిచెర్ల నారాయణరెడ్డి, మెంట రమేష్, కిషోర్, నవీన్, జనసేన యువ నాయకుడు ఇమ్రాన్, వెలుకోటి సురేష్, కూరగాయల రాజా, గవ్వల వెంకీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో చిరంజీవి జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెగా బ్రదర్స్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కన్నెమరకల రమణయ్య చేతుల మీదుగా జనసేన పార్టీ సిమెంట్ బెంచీలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మర్రిపాడు సెంటర్లో మండల జనసేన నాయకులు, మెగా అభిమానులు వీర మహిళలు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఓరుగంటి ప్రమీల, తమటం నారయణ తిరుమల శెట్టి ప్రసాద్ రావు, మంచాల వసంతరాయుడు, ఆర్లా రవి, నూతలపాటి శ్రీను, పాపయ్య, వెంకటేష్, రామకృష్ణ, కన్నెమరకల హరికృష్ణ, శ్రీకాంత్, వెంకటరమణయ్య, చిన్నా, జనసేన కూటమి నాయకులు తోడేటి నరేష్, శెన్న కృష్ణారెడ్డి, అనంతసాగరం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలిచర్ల జనార్ధన్, ముద్దాలశివ జనసేన సైనికులు పాల్గొని విజయవంతం చేశారు.

# పీ4 అమలుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్న ఆర్డీవో

*(మొదటి పేజీ తరువాయి)*

నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో ముమ్మరంగా పర్యటించారు. ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మార్గదర్శకులను, బంగారు కుటుంబాలను గుర్తించి ఎంపిక చేశారు. ఆత్మకూరు రూరల్ మండలంలో 467 మంది బంగారు కుటుంబాలను, 102 మంది మార్గదర్శకులను, ఆత్మకూరు అర్బన్‌లో 732 బంగారు కుటుంబాలు, 112 మంది మార్గదర్శకులు, అనంతసాగరం మండలంలో 697 బంగారు కుటుంబాలు, 11 మంది మార్గదర్శకులను, ఏఎస్‌పేట మండలంలో 459 బంగారు కుటుంబాలను, 112 మంది మార్గదర్శకులను, చేజర్ల మండలంలో 523 బంగారు కుటుంబాలు, 119 మంది మార్గదర్శకులను, మర్రిపాడు మండలంలో 956 బంగారు కుటుంబాలు, 158 మంది మార్గదర్శకులను, సంగం మండలంలో 861 బంగారు కుటుంబాలను, 112 మంది మార్గదర్శకులను ఎంపిక చేశారు. ఆయా నిరుపేదలుగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లిలో నిరుపేద గిరిజనులైన జ్ఞానమ్మ కుటుంబాన్ని నాగేశ్వరరావు అనే దాత దత్తత తీసుకోగా.. ఆ కుటుంబ జీవనోపాధికి నాగేశ్వరరావు ఒక లక్ష రూపాయలను ఆర్డీవో పావని చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేయగా, వారు మేకలను కొనుగోలు చేసి ఉపాధి ఏర్పరుచుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ.. పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా ఎంపికైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఆ కుటుంబీకులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా, లేదంటే వారికి అందేలా సంబంధిత దరఖాస్తులు చేయించి మంజూరు చేయించడం, అవసరమైన ఇంటి నివేశన స్థలాలు, గృహాలు మంజూరు చేయించడంతోపాటు వారి జీవనోపాధికి అవసరమైన ఆర్థిక సాయమందించడం చేయాలని, పీ4 లక్ష్యం అదేనని ఆమె పేర్కొన్నారు. కేవలం విరాళాలు ఇవ్వడమే కాదని, ఆయా కుటుంబాల స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వం ద్వారా అవకాశాలున్నవాటిని అందేలా చూడడం, అవసరమైన స్వయం ఉపాధికి అవకాశాలు చూపడం ఈపథకం లక్ష్యమని, అందువలన ఆర్థిక స్తోమత కలిగిన వారు స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా రావాలని, నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని, తద్వారా పేదరిక నిర్మూలన జరగాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశయం అదేనని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద, ప్రజాసంఘాల వారు, ప్రజలు సహకరించి పీ4ను విజయవంతం చేయాలని, తద్వారా పలు కుటుంబాలను దారిద్ర్యరేఖకన్నా పైకి తేవాలని పావని కోరారు. ఆమె పట్టుదల, శ్రద్ధ, చిత్తశుద్ధి గమనిస్తుంటే పీ4 పథకాన్ని లక్ష్యం దిశగా సాగించగలదని పలువురు భావిస్తున్నారు.

# నెల్లూరు జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన వరం మైపాడు బీచ్

- మైపాడును కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబు నాయుడు సంకల్పం
- బంగారమ్మ ఆలయ నిర్మాణంతో మైపాడు బీచ్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది
- పీ4 కార్యక్రమం ద్వారా ఉప్పు కాలువలో సిల్ట్ క్లియరెన్స్‌కు ముందుకు వచ్చిన స్థానికులను అభినందనలు
- టూరిస్టుల భద్రత కోసం బీచ్‌లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం
- మైపాడు - నెల్లూరు రహదారి త్వరతగతిన పూర్తి చేసి మైపాడు అభివృద్ధికి కృషి
- శరవేగంగా జరుగుతున్న ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణం ద్వారా తీరప్రాంత వాసుల ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మైపాడు బీచ్‌ను ఒక సమగ్ర ప్రణాళికతో కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆనందతో కలిసి మైపాడులో నిర్వహించిన బీచ్ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణపై జిల్లా కలక్టర్, టూరిజం అధికారులతో ఆమె చరించారు. అనంతరం బీచ్ సమీపంలో నిర్మిస్తున్న బంగారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సంబంధించి ద్వారబందర ప్రతిష్ట కార్యక్రమమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. మైపాడు బీచ్ సమీపంలో ఉన్న ఉప్పు కాలువలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పీ4 కార్యక్రమం ద్వారా సిల్ట్ క్లియరెన్స్‌కు ముందుకు వచ్చిన స్థానికులను అభినందించారు. ఈ సిల్ట్ క్లియరెన్స్ చేయడం ద్వారా మత్స్యకారుల బోట్లు నేరుగా సముద్రంలో వెళ్లేందుకు రూట్ క్లియర్ అవుతుందన్నారు. దాదాపు 6 కిలో మీటర్లు ఉన్న ఉప్పు కాలవలో కేరళ తరహా బోట్ రైడింగ్స్ నిర్వహించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు. వీకెండ్స్‌లో కుటుంబ సమేతంగా సరదాగా గడపాలంటే నెల్లూరు జిల్లాలో ఉన్న ఏకైక పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో పర్యాటకులు నెల్లూరు నుంచి మైపాడు బీచ్ చేరుకోవడానికి రోడ్డు మార్గం ప్రధాన అవరోధంగా ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో కేవలం శిలా ఫలకానికే పరిమితం అయి వున్న మైపాడు నెల్లూరు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక కదలిక వచ్చిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామన్నారు. మైపాడులో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే హెూటల్స్, రిసార్ట్‌లు, హెూమ్ స్టేలు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. టూరిస్టుల భద్రత కోసం బీచ్ లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మైపాడు బీచ్‌తో పాటు ఇందుకూరు పేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. తాను నేను ఎమ్మెల్యేగా గెలుపొందాక ఇందుకూరు పేట మండలంలో లో ఓల్టేజి సమస్యను నివారించేందుకు కుడితి పాళెం వద్ద 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో శంకుస్థాపనకే పరిమితమై ఉన్న ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణాన్ని వేగవంతం చేసామన్నారు. పెన్నానదిపై ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణం పూర్తయితే ఇందుకూరు పేట - విడవలూరు మండలాల మధ్య ప్రస్తుతం గంటల్లో ఉన్న ప్రయాణ దూరం నిమిషాలకు చేరుతుందన్నారు. బ్యారేజ్ వద్ద నిల్వ వున్న నీళ్ల భూమి లోనికి ఇంకడం ద్వారా తీరప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకూరు పేట మండల వాసులు విద్యుత్ బిల్లులు చెల్లించే విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని గత ప్రభుత్వం కోవూరు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విలీనం చేయాలనీ నిర్ణయం తీసుకుంటే తాను ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని ఒప్పించి ఇందుకూరు పేటలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని యధాస్థితిగా కొనసాగించేలా చేశానన్నారు. ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, ఇందుకూరుపేట తహసీల్దారు గోపికృష్ణ, ఎంపిడిఓ నాగేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, పిఎల్‌రావు నరసింహులు, టూరిజం, ఆర్‌అండ్‌బి అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, టిడిపి కార్యకర్తలు, మైపాడు గ్రామ కాపులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రైతు పాలనలో సంతోషంగా ఉన్న అన్నదాతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం విస్మరించిన రైతు బంధు పథకాన్ని పునరుద్ధరించి నామ మాత్ర వడ్డీతో అన్నదాతలకు రుణ సౌకర్యం కల్పిస్తామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో జరిగిన ముదివర్తి, పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల ప్రమాణ స్వీకారంలో ఆమెకు రైతులు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కో ఆపరేటివ్ అధికారుల సమక్షంలో పడుగుపాడు సొసైటి ఛైర్మెన్‌గా నాగారెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్లుగా నర్రా శ్రీనివాసరావు, నాగిరెడ్డి జయశంకర్ ముదివర్తి సొసైటి ఛైర్మెన్‌గా తన్నీరు రాజయ్య, డైరెక్టర్లుగా బాడుగ మస్తానయ్య, వరికొండ సుబారావులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక చేయూతనిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని కొనియాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. గత రబీ సీజన్‌లో ధాన్య సేకరణ చేసిన 24 గంటలలోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసినట్టుగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కూడా రైతుల నుంచి ధాన్య సేకరణ చేయాలని మంత్రిని కోరినట్లు ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జమ్మిపాలెం గ్రామానికి టిడిపి కార్యకర్త మల్లపాటి సుధీర్ కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. బాధిత కుటుంబానికి విపిఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ముదివర్తి, పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఛైర్మెన్లు, డైరెక్టర్లుగా సేవాభావం కలిగిన వ్యక్తులను నియమించామన్నారు. అధికారుల, రైతులు మరియు గతంలో సహకార సంఘ ఛైర్మెన్లుగా పని చేసిన అనుభవజ్ఞుల సలహాలు తీసుకొని రైతులకు అండగా ఉండాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన సహకార సంఘ పాలక వర్గాలను కోరారు. విత్తనాలు, ఎరువుల సరఫరాతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి అన్నదాతల ఆదుకునే బాధ్యత సహకార సంఘాలపై ఉందన్న విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పడుగుపాడు సొసైటీ అభివృద్ధికి కృషి చేసిన పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డిని ఆమె ప్రశంసించారు. ఇటీవల "పడుగుపాడు అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటి" ఆధ్వర్యంలో హెచ్‌పీసీఎల్ భాగస్వామ్యంతో ఇనుమడుగులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి సహకార సంఘాలకే ఆదర్శంగా నిలిచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రగతి పథంలో దూసుకుపోతున్న పడుగుపాడు సొసైటీ మరింత అభివృద్ధి చేసి రాష్ట స్థాయి గుర్తింపు తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కోవూరు తహసీల్దారు సుబ్బయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్రెడ్డి, టిడిపి మండల కార్యదర్శి కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జిల్లా కో అగ్రికల్చర్ ఆపరేటివ్ సొసైటి అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

### కార్యకర్త సుధీర్ కుటుంబానికి పార్టీ రూ.5 లక్షల సాయం

### బాధిత కుటుంబానికి చెక్కు అందించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కార్యకర్తలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, కార్యకర్తలే పార్టీకి ప్రాణమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. పడుగుపాడులో సొసైటీల ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబానికి పార్టీ తరపున 5 లక్షల చెక్కును అందించారు. వివరాల మేరకు.. జమ్మిపాలెంకు చెందిన మల్లపాటి సుధీర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కష్టపడి పనిచేశారు. అయితే 3 నెలల కిందట రోడ్డు ప్రమాదంలో సుధీర్ మృత్యువాత పడ్డారు. దాంతో ఆ కుటంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. దీనిపై వెంటనే స్పందించిన మండల పార్టీ నాయకులు విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. సుధీర్ సభ్యత్వ కార్డులు, మృతి వివరాలు తెలియజేశారు. దాంతో వెంటనే అధిష్టానం కార్యకర్త సుధీర్ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును మంజూరు చేసింది. ఆ చెక్కును శనివారం ఎమ్మెల్యే ప్రశాంతమ్మ బాధిత కుటుంబానికి అందజేశారు. సుధీర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధీర్ కుటుంబానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆమె వెల్లడించారు.

# విద్యార్థులు మంచి క్రీడాకారులుగా రాణించాలి






## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన విబిఆర్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** యువతలో మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని, మంచి క్రీడాకారులుగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ నేతృత్వంలో యోనెక్స్-సన్ రైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలను విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడాకారులుగా రాణించాలన్నారు. విజేతలుగా నిలిచిన యువకులకు భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ యోనెక్స్ సన్ రైస్ సంస్థ సహకారంతో సబ్ జూనియర్ అండర్ 15 బాలురు బాలికలకు బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులుగా రాణించేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయని ముక్కాల తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లు తొలగించడం దుర్మార్గం

**▶ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వికలాంగుల పింఛన్లు తొలగించడం దుర్మార్గమైన చర్యని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్దరణ చేసి వికలాంగులని ఆదుకోవాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోనే దాదాపు 1000కు పైగా అన్ని అర్హతలు ఉన్నా వికలాంగుల పింఛన్లు తొలగించడం తద్వారా వికలాంగుల ని ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదు.. వికలాంగుల ఉసురు కూటమి ప్రభుత్వం కి కొట్టుకుంటుందన్నారు. తీసివేసిన పింఛన్లు పునరుద్దరణ చేయకపోతే వికలాంగుల తరుపున వైయస్సార్సీపి పోరాటం చేస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు తొలగించిన దాఖలాలు లేవు.. పింఛన్లు తొలగించడంతో వికలాంగుల మనోధైర్యం దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వంకి వికలాంగులు సరైన సమయంలో సరైన గుణపాఠం చెబుతారన్నారు.

## జలదంకిలో మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలం కేంద్రంలోని జలదంకిలోని రైస్ మిల్ వద్ద శుక్రవారం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొట్టె వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, కార్యక్రమం నిమ్మలపల్లి రామ చైతన్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం జనసేన నాయకులు రామచైతన్య మాట్లాడుతూ.. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌తో ఎందరికో ప్రాణ దానం చేశారన్నారు. కేంద్ర మంత్రిగా ప్రజాసేవ చేశారన్నారు. ప్రభుత్వమే ఆయనకు పద్మవిభూషణ్‌తో సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో తోట మురళి, రఘు, మాధవ్‌రావు, గంటా అశోక్, రవిచంద్ర, మనోహర్, శనివారపు బ్రహ్మయ్య, కాజా మస్తాన్, వడ్డీ వంశీ, ఆలూరి మధు, నాగిశెట్టి పవన్, మెగా అభిమానులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాల పై శిక్షణ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని గ్రామ వ్యవసాయ,ఉద్యాన సహాయకులకు ఖరీఫ్ సీజనులో మండలంకు (వరిపంటకు సంభంధించి) మంజూరు అయిన పంటకోత ప్రయోగాలను రైతుల పొలంలో ఎలా నిర్వర్తించవలెనో సహాయ గణాంక అధికారి అయిన రాజేంద్రప్రసాద్ శిక్షణను ఇవ్వడం జరిగింది. వ్యవసాయ అధికారి పంట కోత ప్రయోగాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. మండలంలో వున్న ప్రతీ రైతు (పంట వేసిన లేక పంట వేయకపోయినాకూడ ప్రతీ సర్వే నంబరును అలాగే ఉద్యానపంటలను కూడా నమోదు చేయవలెనని సిబ్బందిని ఆదేశించడమైనది. ఇందులో ప్రతీ రైతు తమవంతు బాధ్యతగా సిబ్బందిని కలిసి పంట వేసినా పంట వేయకపోయినా ప్రతీ సర్వే నంబరును మన గ్రామ వ్యసాయ/ ఉద్యాన సహాయకులతో పంట నమోదు చేయించుకొనవలసినదిగా రైతన్నలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఎక్సటెన్షన్ ఆఫీసర్స్ మునెమ్మ భాగ్యలక్ష్మి.. వ్యసాయ సిబ్బంది వారి విధులను ఎలా నిర్వర్తించవలెనో సూచించడమైనది.

## ఏఎస్పేటలో నేడు విద్యుత్ అంతరాయం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మరమ్మతులు నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ట్రాన్స్కో ఏ ఈ నిరంజన్ తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గండిపాళెం, యర్రబల్లిగడ్డ, అప్పసముద్రం గ్రామాల్లో గంగమ్మ, అన్నపూర్ణాదేవి, మహాలక్ష్మి ఆలయాలతోపాటు ఉదయగిరి పట్టణంలోని సంతానలక్ష్మి. పార్వతీపరమేశ్వర ఆలయాల్లో భక్తులు అధికసంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలైకులు అవమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు నిర్వహించారు. సంతానలక్ష్మి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం. నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్త్రీ శక్తీ పథకం సూపర్ సక్సెస్..



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్త్రీ శక్తీ ఉచిత బస్సు ప్రయాణం మహిళలుకు ఎంతగానో ఉపయోగపడుతుందని వింజమూరు మహిళలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం గురించి మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మహిళలు మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుండి ప్రారంభించి రాష్ట్రంలో మహిళలకు కానుకగా కూటమి ప్రభుత్వం అందించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎంతో సౌకర్య వంతంగా, సౌలభ్యంగా ఉందని మహిళలు తెలియజేశారు. కొంతమేర ఆర్థిక ఇబ్బందులను తొలగించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠ వేస్తుందని కొనియాడేరు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రగతి కళాశాలలో నషా ముక్తా భార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను అలవాటు చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండడంతోపాటు ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడవద్దన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం మండలస్థాయి సమీక్ష సమావేశాన్ని స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించారు. ఉదయగిరి మండల అభివృద్ధి అధికారి అప్పాజీ అధ్యక్షతన మండల విద్యాశాఖాధికారులు తోట శ్రీనివాసులు, టీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల స్థాయిసమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. ఉల్లాస్ కార్యక్రమం, యుడైస్ ప్లస్, డ్రాప్ అవుట్స్ ఎన్రోల్మెంట్, అపార్ ఐడి రిజిస్ట్రేషన్, ఎస్ఆర్‌కేవీఎం అథెంటిఫికేషన్, మధ్యాహ్నం బడి భోజనం, ఎఫ్ఏ1 మార్క్స్ ఎంట్రీ, స్కూల్ గ్రాంట్స్ తదితర అంశాలపై ప్రధాన ఉపాధ్యాయులతో చర్చించి అన్ని విషయాలలో మండలాన్ని జిల్లాస్థాయిలో ప్రథమ స్థాయిలో ఉండే విధంగా అందరూ సహకరించాలన్నారు.

# ప్రతాప్‌రెడ్డి నువ్వు ఎన్ని జన్మలెత్తినా ఎమ్మెల్యేని ఏమి చేయలేవు

- ఎమ్మెల్యే కావ్యకి జలదంకి మండలం ప్రజలు అండగా ఉంటాం
- టీడీపీ జలదంకి మాజీ కన్వీనర్ చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రతాప్ కుమార్ రెడ్డీ నువ్వు ఎన్ని జన్మలెత్తినా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఏమి చేయలేవని జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ చిత్తా బత్తిన మస్తాన్‌రెడ్డి అన్నారు. అన్నవరం క్వారీలో డ్రోన్లను పంపించే హక్కు నీకు ఎవరు ఇచ్చారని రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తీరును ఎండగట్టారు. కావ్యాను హత్య ప్రయత్నం చేయడానికి వచ్చి మాట మారుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం 9వమైలు సెంటర్లో కూటమి పార్టీల నేతలతో కలిసి ఎంపీపీ గోచిపాతల వెంకట రమణయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్రాహ్మణక్రాక పంచాయతీ నుంచి కావలి ఎమ్మెల్యేలుగా ఇద్దరు గెలిచారని, ఒకరు ఒంటరి వేణుగోపాల్ రెడ్డి కాగా రెండవ వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ప్రతాప్‌రెడ్డి హత్యారాజకీయాలకు పాల్పడుతున్నారని, కావ్య కృష్ణారెడ్డిని హతమార్చేందుకు యత్నించారని ఇది మంచి పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తీరును విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోచిపాతల వెంకటరమణ మాట్లాడుతూ 2019లో వైసీపీకి సపోర్ట్ చేసిన కావ్య కృష్ణారెడ్డి అప్పుడు మంచి వ్యక్తి, 2024లో టిడిపిలో పోటీ చేసి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో, కావలి నియోజకవర్గంరికార్డ్ స్థాయిలోగెలిస్తే చెడ్డ వ్యక్తి అయ్యాడా అంటూ మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా 2019లో కావ్య కృష్ణారెడ్డి టిడిపి అభ్యర్థిగా పోటీలో నిలిచేందుకు తీవ్రంగా ప్రయత్నించారని ఆ సమయంలో బొల్లినేని వెంకట రామారావుకు చంద్రబాబు నాయుడు టిక్కెట్ కేటాయించడంతో మరుసటి రోజు ఉదయమే ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా నువ్వు (రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి) కావ్య కృష్ణారెడ్డి ఇంటికి రాలేదా? కావ్య కృష్ణారెడ్డి ఉదయగిరి ,కావలి నియోజకవర్గం అభ్యర్థుల ఎన్నికకు సహకరించి గెలిపించలేదా? అప్పుడు కావ్య కృష్ణారెడ్డి మంచి ఇప్పుడు రౌడీ నా మీరు మాట్లాడే మాటలు ఒక్కసారి అవగతం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి హితవు పలికారు. జలదంకి ఎంపీపీగా కావ్య కృష్ణారెడ్డి పోరాడి ఆయన హక్కును కాపాడుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావ్య కృష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ఒడిగట్టిన నిందితులతో పాటు, సూత్రధారి అయిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కావ్య కృష్ణారెడ్డికి బ్రాహ్మణక్రాక పంచాయతీ వెన్నెముక అని, బ్రాహ్మణక్రాక పంచాయతీతో పాటు జలదంకి మండలం ప్రజలుగా మేమంతా కావ్యాను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, అవసరమైతే కావలికి వచ్చి పోరాటానికి సిద్ధమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కావ్య కృష్ణ రెడ్డి అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వర్షాకాల వ్యాధుల అవగాహన : డాక్టర్ వి.కరుణాకర్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నేటి విద్యార్థులె రేపటి పౌరులు కాబట్టి విద్యార్థి చైతన్యమైతె వారి కుటుంబం తద్వార చుట్టు ఉన్నవాళ్లను మార్చగలిగె శక్తి ఒక్క విద్యార్థులకె ఉంది చదువు కరాబు కాకుండా చక్కగ చదువుకోవాలంటె ఆరోగ్యము ముఖ్యం అలాంటి ఆరోగ్యపరిరక్షణలో భాగంగా వ్యాధి వచ్చిన తరువాత చికిత్స తీసుకోవడం కంటె రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం అందుకనె వర్షాకాలంలో వచ్చె వ్యాధుల గురించి అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి లేగుంటపాడులోని ప్రాధమిక పాఠశాలలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో తడవడం, పరిసరాల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ధిచెంది చాల రకాల వ్యాధులు దోమకాటు వల్లవస్తున్నాయి ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా, చికెన్ గన్యా, డెంగ్యు, కలరా, వైరల్ జ్వరాలు జలుబు ఇవె కాకుండా జలుబు జ్వరాలు దగ్గు ఆయాసం చర్మవ్యాధులు, ఇవన్ని రాకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లో నీరు నిల్వ లెకుండా చూడాలని, ఒకవేళ ఉన్నా కీటక నాశిక కెమికల్స్‌ని పిచికారి చెయ్యాలని అలా అందరిని చైతన్యవంతుల్ని చెయ్యాలని డా కరుణాకర్ సూచించారు. అలానే వ్యక్తిగత శారీరక పరిశుభ్రత కూడా చాల ముక్యమని దానిలో భాగంగా హండ్ వాష్ (చేతులను శుభ్రపరుచుకునె విధానాన్ని) నెర్పించి అందరి చేత ప్రాక్టీస్ చెపించి దాని ప్రాముక్యతను వివరించారు క్రమం తప్పకుండా పాటిస్తామని ప్రతిఘ్న చేపించారు. అక్కడున్న విద్యార్థులకు, సిబ్బందికి వర్షకాల వ్యాధులు రాకుండా హొమియో ప్రివెంటివ్ మందును పంచి ఏలా వాడాలో చెప్తు దానివల్ల ఏయో రోగాలు రావో వివరించారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణ, పాఠశాల సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# నైపుణ్యాల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ పావని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనెల 25వ తేదీ నుండి 20రోజులపాటు నైపుణ్యాభి వృద్ధి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ కూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని కోరారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంత సాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలకు చెందిన ఆసక్తిగల నిరుద్యోగ యువతకు జిల్లా స్కిల్‌డెవలప్‌మెంట్ కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు నూతనంగా వ్యాపారాలు ప్రారంభించాలన్న ధృఢసంకల్పం ఉంటే ఈ శిక్షణ పొందాలని ఆమె సూచించారు. ఆసక్తిగలవారు ఐకెపి ఏపిఎం, ఎంపడివో, మెప్మా సిఎంఎంల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆర్డీవో కోరారు. ఈనెల 25వ తేదీ నుండి ఆత్మకూరులో 20 రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పావని కోరారు.



# రంగనాథుని చెంత లక్ష కుంకుమార్చన



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామివారి దేవస్థానం నందు శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు దేవస్థానం నందు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తగా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి, నెల్లూరు వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమం నందు 500 మందికి పైగా మహిళా భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఉభయ కర్తలుగా వేణుంబాక శివ కళ్యాణ్‌రెడ్డి, చైతన్య దంపతులు వ్యవహరిం చారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# వివిధ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకై వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్లకు తెలంగాణ – తమిళనాడు ప్రాంతాలలో ఐదు రోజుల స్టడీ టూర్‌ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం తమిళనాడు, చెన్నై పట్టణంలోని సిఅండ్‌డి ప్లాంట్, బయో మైనింగ్ ప్లాంట్, డోర్ టు డోర్ కలెక్షన్ విధానం, సత్యవేడులోని చికెన్ వెస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లలో బృంద సభ్యులతో కలిసి నెల్లూరు నగర్ పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పాల్గొని వివిధ అంశాలపై అధ్యయనం చేశారు.

# మండపాలకు ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరి : సీఐ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేది వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను మండపాలలో ప్రతిష్టించి, పండుగ జరుపుకొనే వ్యక్తులు గణేష్ ఉత్సవ్.నెట్ అనే వెబ్సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలిగిరి సీఐ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విగ్రహాలను పెట్టుకునే వ్యక్తులు పైన తెలిపిన వెబ్ సైట్ ఓపెన్ చేసి పోలీస్ వారి వద్ద నుండి పర్మిషన్ తీసుకొనుటకు సదరు వెబ్ సైట్ ఓపెన్ చేయగానే గణేశ్ ఉత్సవ్ 2025 ఆన్లైన్ పర్మిషన్ పోర్టల్ ఓపెన్ అవుతుందని, అందులో అప్లై హర్ ఉన్నచోట మీ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేసి జనరేట్ ఓటీపీ పైన క్లిక్ చేసిన తరువాత మీ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుందన్నారు. దానిని అక్కడ ఎంటర్ చేస్తే అప్లికేషన్ ఫారం ఓపెన్ అవుతుందనీ, తరువాత అక్కడ అడిగిన అన్ని వివరాలు పూరించిన తరువాత సదరు అప్లికేషన్ పోలీస్ స్టేషన్ కు వస్తుందన్నారు. అంతట అక్కడ నుండి పోలీస్ వారు చెక్ చేసి అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తరువాత అదే వెబ్ సైట్ నందు క్యూఆర్ కోడ్ ఓపెన్ అవుతుందని అంతట సదరు కోడ్ డౌన్ లోడ్ చేసి, ప్రింట్ తీసి గణేష్ మండపం నందు తప్పనిసరిగా వుంచవలెనన్నారు. ఈ కోడ్‌ను పోలీసులు ప్రతిరోజు వచ్చి చెక్ చేస్తారని, గణేష్ ఉత్సవాలు జరుపుకునే వారందరూ కచ్చితంగా సదరు గణేష్ మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకొని, గణేష్ మండంపం నందు కమిటీ సభ్యులు ఎవరైనా ఒకరు ప్రతిరోజు ఉండాలని, అంతేకాకుండా మైక్ సిస్టంలు పెట్టదలచిన వారు మీసేవా నందు అప్లై చేసుకొని పోలీస్ వారి వద్ద నుండి పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలని, అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. నిబంధనలు పాటించక, చట్ట విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వీఎస్‌యూలో ఎన్ఐఓటీ అవగాహన ఒప్పందం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) మెరైన్ బయాలజీ విభాగం మరియు చెన్నై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విభాగానికి రూ.4.12 కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీని ద్వారా మెరైన్ బయాలజీ విభాగాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేయనున్నట్లు వైస్‌చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస్‌రావు తెలిపారు.

**ఫెలోషిప్‌లు :** 2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాల్లో పీజీ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందజేయనున్నారు. పీజీ సెట్ ర్యాంక్ ఆధారంగా టాప్ 15 మంది విద్యార్థులకు నెలకు రూ.10వేల చొప్పున రెండు సంవత్సరాలపాటు మంజూరవుతుంది. అదేవిధంగా 4వ సెమిస్టర్‌లో 10మంది విద్యార్థులకు 6 నెలలపాటు నెలకు రూ.5వేల రూపాయలు చొప్పున ఫెలోషిప్ లభిస్తుంది. సదుపాయాలు, అవకాశాలు, లాబొరేటరీ ఎక్విప్మెంట్ కోసం రూ.2.12 కోట్ల నిధులు కేటాయించారు. (ఎన్ఐఓటీ) శాస్త్రవేత్తల ద్వారా గెస్ట్ లెక్చర్స్, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నారు. అలాగే విద్యార్థులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు (ఎన్ఐఓటీ) లాబ్ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సంయుక్త రీసెర్చ్ ప్రాజెక్టులు నిర్వహించబడతాయి. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ మాట్లాడుతూ.. ఫెలోషిప్‌తో మెరైన్ బయాలజీలో పీజీ చేసే అవకాశం రాష్ట్రంలో కేవలం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోనే ఉంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలన్నారు. ఈ అవగాహన ఒప్పందం సాధనలో విభాగ ఆచార్య సిహెచ్. విజయ కృషిని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, విభాగాధిపతి డాక్టర్ ఎం. హనుమారెడ్డి, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయులు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.సాయి ప్రసాద్ రెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ చాముండేశ్వరి, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలి : ఎంపీడీఓ




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీలలో ఉన్న ట్రై సైకిల్స్ ద్వార గ్రీన్ అంబాసిడర్లు కనీసం వారానికి రెండు సార్లు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించి అందుబాటులో ఉన్న ఎస్ డబ్ల్యు పిసి కేంద్రాల ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయడానికి కృషి చేయాలని అన్నారు. అన్ని గ్రామపంచాయతీలలో రేపు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల సహకారంతో సచివాలయ సిబ్బందిని ప్రజలను సమన్వయపరచుకొని ఈ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అర్చకులకు పురోగతి

## మర్రిపాడులో డీడీఎన్ పథకం ప్రారంభం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని అచ్చమాంబ ఆలయం వద్ద శుక్రవారం టిడిపి శ్రేణులు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిడిఎన్ (ధూప దీప నైవేద్యం) పథకాన్ని ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉండేటటువంటి రామాలయాల్లో అర్చకులుగా పనిచేసే వారికి పథకం వర్తించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. దీంతోపాటుగా అచ్చమాంబ ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్చకులకు ప్రాధాన్యత ఇస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే జరుగుతుందని తెలియజేశారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా పేద నిరుపేద మధ్యతరగతి కుటుంబాలను గమనిస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్, మాజీ కన్వీనర్ శాఖమూరి నారాయణ, బోదవాడ సొసైటీ ప్రెసిడెంట్ వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి నారాయణరెడ్డి, మండల బీసీ సెల్ నాయకులు గుర్రం నాగేశ్వరరావు, టిడిపి నాయకులు శేషం హజరత్ బాబు, ఉరిమిండి పెంచల్ రెడ్డి, పరిమి గోవిందయ్య నాయుడు, కే.మధుసూదన్ రెడ్డి, మాడుపూరు చంద్రబాబు తదితర నాయకులు, వివిధ ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర లోకాయుక్త పై అవగాహన పెంచుకోవాలి



## సామాజికవేత్త మాలకొండ రెడ్డి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** అవినీతిని నియంత్రించడానికి ఏర్పాటైన లోకాయుక్త చట్టంపై అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. నష్టపోయిన ఫిర్యాదారుడు కేవలం 150 ద్వారా సత్వర న్యాయం పొందవచ్చునని తెలిపినారు గతంలో రాష్ట్ర లోకాయుక్త చైర్మన్‌గా నిర్వహించిన జస్టిస్ సుభాష్యన్ రెడ్డి లోకాయుక్త వ్యవస్థకు వన్నెతెచ్చినారని తెలిపారు న్యాయం కొరకు ఫిర్యాదు అధికారులు ప్రజా ప్రతినిధులు సువిచారించి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగే విధంగా లోకాయుక్త కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర సమస్యలు రాష్ట్ర లోకాయుక్తచట్టం ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని దీని ద్వారా న్యాయం జరిగేందుకు దీన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మసీదును సందర్శించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నవాబుపేటలోని బాబా మియా మసీదును వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్‌తో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులతో సమావేశమై వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించేలా చూస్తామని వేమిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## భువనేశ్వరి దేవి ఆలయంలో శ్రావణమాస శోభ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట లో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రావణ మాసం సందర్భంగా చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం లక్ష కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ, ఉంజల్ సేవ అత్యంత వైభవంగా జరిగింది.

## మినగల్లులో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం మినగల్లు గ్రామంలో శుక్రవారం అనంతసాగరం మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలిచెర్ల జనార్ధన్, కోలకాడి మహేష్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మర్రిపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఓరుగంటి ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మినగల్లు గ్రామంలోని సిమెంట్ బెంచిని ఏర్పాటు చేసి ఓరుగంటి ప్రమీల చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్న జనసేన, మొద్దు పెంచలయ్య, ముద్దాల శివభాస్కర్, ఓరుగంటి రేనింగి, నాగార్జున, తరుణ్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర బీమా పథకాల పై ప్రజలకు అవగాహన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని గుంపర్లపాడు గ్రామంలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని కావలి యడవల్లి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ జన సురక్ష కార్యక్రమంలో పలువురు కెనరా బ్యాంక్ అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం బ్యాంక్ ద్వారా అందజేస్తున్న పలు బీమా పథకాలను గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో యడవల్లి బ్యాంక్ మేనేజర్ డివిఎన్ శ్రీనివాసరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.మణి శేఖర్, డివిజనల్ మేనేజర్ సురేష్, ఎఫ్ ఎల్ సి కోఆర్డినేటర్ రవిశంకర్, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషి చేస్తా..

## అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికడతాం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని యర్రబల్లి పాలెం చెరువు నుండి నేషనల్ హైవేకి టిప్పర్లతో తరలిస్తున్న మట్టిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు యర్రబల్లి పాలెంచెరువు నుండి నేషనల్ హైవే పనులకు తరలిస్తున్న గ్రావెల్ను పరిశీలించి ఇరిగేషన్ ఈఈతో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. 12వేల క్యూబిక్ మీటర్ల మట్టికి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారని, ఇప్పటివరకు ఎనిమిది వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారని, మిగిలినవి ప్రస్తుతం తరలిస్తున్నారని తెలిపారు అలాగే నియోజకవర్గంలోని సుమారు 145 చెరువుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చెరువులన్నిటికీ అధ్యక్షులను నియమించడం జరిగిందని, వారి పర్యవేక్షణలో చెరువుల అభివృద్ధి జరుగుతుందన్నారు. చెరువుల లోపల నియంత్రణ లేకుండా, గోతులు తీస్తున్నారని, ఇకపై అలా జరగకుండా క్రమ పద్ధతిగా, చెరువు అభివృద్ధి చెందేలాగా మట్టిని తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి గండి లేకుండా, పర్మిషన్‌తో అధికారుల పర్యవేక్షణలో మట్టిని తరలించే విధంగా, చర్యల చేపడతామన్నారు. అదేవిధంగా వింజమూరు నుండి నంది గుంట కు వెళ్లే రహదారి పక్కన ఎడమ చేతి వైపు ఉన్న ప్రభుత్వ భూమిలో నుడా లేఅవుట్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చి, తద్వారా వింజమూరు అభివృద్ధికి కృషి చేయాలని ప్రణాళిక చేశా మని, ఆ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా జలదంకి మండలంలో భూ వివాదం జరుగుతుందని అక్కడికి వెళ్లి పరిశీలించి, ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. కనుక అందరం కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, కే శ్రీనివాసులు నాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


సూర్య నేటి దినపత్రిక

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రావణ మాస పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శ్రావణమాసం 5వ శుక్రవారం సందర్భంగా ఉదయం 7లకు శ్రీ అమ్మవారి అంతరాలయంలో పూలంగి సేవ నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ అమ్మవారికి ధాన్యంతో (ఒడ్లు) ప్రత్యేక అలంకరణ చేయుట జరిగింది. పూలంగి సేవ, పల్లకీ సేవకు ఉభయకర్తలుగా కొలపర్తి రమేష్, సువర్ణలక్ష్మి వ్యవహరించారు. తదుపరి అనివెట్టి మండపం నందు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి లక్షకుంకుమార్చన నిర్వహించుట జరిగింది. లక్షకుంకుమార్చన పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సూరావజ్ఝల రఘు రామమూర్తి, ఉప ప్రధాన అర్చకులు, వేదపండితులు అర్చకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకొని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ప్రతి శుక్రవారం భక్తుల విరాళముల ద్వారా వచ్చే సొమ్ముతో దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం జరుతుంది. ఈ శుక్రవారం ఐదు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయుట జరిగింది. అన్నదాన కార్యక్రమంను భక్తులు ఇచ్చిన విరాళాలు ద్వారా నిర్వహించుట జరిగింది. ఇదేవిధంగా ప్రతి శుక్రవారం జరగు అన్నదాన కార్యక్రమంకు భక్తులు విరాళాలు ఇవ్వవలసినదిగా ఆలయ అధికారులు కోరారు. తదుపరి సాయంత్రం 6గంటలకు వీణాకచ్చేరి, వేదపారాయణం 6.30 గంటలకు సంధ్యామేళం, రాత్రి 7.30 గంటలకు కుంభ హారతులు, 8.00 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలను ఆలయ సహాయ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షించారని ఆలయ అధికారులు తెలిపారు.





# మల్లికార్జున స్వామి ఆలయంలో వీణ వాయిద్యం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ నందు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వీణ వాయిద్యం ఆకట్టుకుంది. ప్రసిద్ధ కళాకారులు ఆర్.పద్మ చక్రవర్తి, పి.హేమ లక్ష్మీ, ఎస్.నాగలక్ష్మీ తమ అద్భుతమైన వీణ వాయిద్యంతో భక్తులను, సందర్శకులను మంత్ర ముగ్ధులను చేశారు. భక్తి గీతాలు, శాస్త్రీయ రాగాల సమ్మేళనంతో సుందర మైన సంగీత వాతావరణం నెలకొంది. వీణనాదం ఆలయ ప్రాంగణ మంతా ప్రతిధ్వనిస్తూ, కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. సందర్భంగా ఆలయ అధికారులు, భక్తులు కళాకారులను అభినందించారు. సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

# కామాక్షితాయి ఆలయంలో లక్ష కుంకుమార్చన



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ నందు చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థం విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం అమ్మవారికి నవావరణ పూజ, ఖడ్గమాల సహస్రనామార్చన, సామూహిక లక్ష కుంకుమార్చన, పంచామృత అభిషేకం, నిత్య కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. సాయంత్రం సామూహిక కుంకుమార్చన, పల్లకీ సేవలు వైభవంగా సాగాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో త్రాగునీటి పంపిణీ, క్యూ లైన్‌లో ఉచిత ప్రసాదం, అన్న ప్రసాదం వంటి ఏర్పాట్లు చేశారు.

# టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలి : ఎస్ఈ

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్‌రావు శుక్రవారం స్థానిక రామలింగాపురం కూడలిలోని అన్న క్యాంటీన్ పరిశీలించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యత, ప్రమాణాలను తనిఖీ చేశారు. నిర్దేశించిన మోతాదు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు మూడు పూటలా అందించాలని, క్యాంటీన్ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. చల్లటి, సురక్షిత తాగు నీటిని ప్రజలకు అందుబాటులో ఉంచి, టోకెన్ విధానం ద్వారా మాత్రమే అందరికీ ఆహారాన్ని అందించాలని సూచించారు.

